## అన్నదానం మహాదానంతో సమానం

### బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్

అన్నదానం ప్రారంభిస్తున్న వినయ్‌భాస్కర్

కాజీపేట, మార్చి 9 : సమాజంలో ఆకలితో ఉన్న వారికి అన్నదానం చేయడం మహాదానంతో సమానమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. సోమిడిలోని సోమేశ్వరాలయంలో శనివారం మహేశ్వర-వీరస్వామి దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర దివ్యాంగుల సంస్థ మాజీ చైర్మన్ వాసుదేవారెడ్డి, కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, నాయకులు పాలడుగుల శివకుమార్, సుంచు కృష్ణ, రామస్వామి, సుంచు అశోక్, ముదిరాజ్ కుల సంఘం పెద్దలు చుంచు చంద్రయ్య, శ్రీహరి పాల్గొన్నారు.

## ముగిసిన నాటక ఉత్సవాలు

సమావేశంలో మాట్లాడుతున్న ఈగ మల్లేశం

వర్ధన్నపేట, మార్చి 9: మండలకేంద్రంలోని భారతీయ నాటక కళా సమితిలో వారం రోజులపాటు జరిగిన తెలుగు రాష్ట్రాల స్థాయి నాటికల పోటీలు శనివారం ముగిశాయి. ఈ ముగింపు ఉత్సవానికి కేంద్ర ఖాదీ బోర్డు మాజీ డైరెక్టర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఈగ మల్లేశం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భారతీయ నాటక కళాసమితి ప్రారంభమై 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వాహకులు ప్రత్యేక నాటక పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ పట్టణాలకు చెందిన కళాకారులు హాజరై ప్రత్యేకంగా నాటికలను ప్రదర్శించారు. అనంతరం విజేతలకు బహుమతులు, నగదు పారితోషికాన్ని అందించారు. కార్యక్రమంలో వనం లక్ష్మీకాంతారావు, కళాధర్‌రాజు, బలం సినిమా కేతిరి సుధాకర్‌రెడ్డి, కిశోర్, శ్రీనివాస్, చీటూరి అశోక్, సమితి అధ్యక్షుడు గాడిపెల్లి రాజేశ్వర్, నవీన్, పురుషోత్తమరావు, మాశెట్టి సోమయ్య, ఈగ సాంబయ్య, అప్పన్, సంజీవరావు, సిలువేరు కుమారస్వామి, తుమ్మల యాకయ్య, పోశాల సూర్యనారాయణ, శ్రీనివాస్, రాజు, కుమారస్వామి పాల్గొన్నారు.

## 'సంరక్ష'లో మహిళా దినోత్సవం

మహిళా వైద్యులను సన్మానిస్తున్న నిర్వాహకులు

కాశీబుగ్గ, మార్చి 9: వరంగల్ 19వ డివిజన్ నర్సంపేట రోడ్డులోని సంరక్ష సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్‌లో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. డైరెక్టర్లు డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ ఉషారాణి, డాక్టర్ వై.పద్మ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో సేవలు అందిస్తున్నారన్నారు. అనంతరం ఏడుగురు మహిళా వైద్యులు సంధ్యారాణి, ఉషారాణి, వై.పద్మ, కస్తూరి ప్రమీల, మాధవి, మేఘన, శ్రావ్యరెడ్డిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైద్యురాలు ప్రసన్న, సరిత, విద్యాధరి, మౌనిక, జ్యోతి, తేజ, గౌతమి ఝాన్సీ, నివేదిత, స్వర్ణలత, రజిత, స్వాతి, సాగరిక, ఆస్మా, శిరీష, ఫర్జానా, అక్షయ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

REAL ESTATE

శ్రీ లక్ష్మి గణపతి రియల్ ఎస్టేట్స్
★రామన్నపేటలో 204 G+2, 95 Lakhs, 204 కమర్షియల్ 1.65 Co., 181 ఓపెన్ ప్లాట్ 60 Lakhs, 25 గజాల కమర్షియల్ 16 Lakhs, ఓపెన్ 4 ప్లాట్స్, 20 గజాలు, 153 గజాలు, 1.50 Co.,. Cell: 9912244025, 9292104080.
NTW-323176

HMDA & RERA PLOTS
★3-5 సంవత్సరాలలో Future City
బీబీనగర్‌లో 200 ఎ॥ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA ప్లాట్లు 60% లోన్‌తో గేటెడ్ కమ్యూనిటీలో కలవు: 8109994456.
NT-320386

HOUSE FOR SALE

★కాజీపేట, సిద్దార్థ నగర్, స్ట్రీట్ నెం.5లో గల H.No. 1-1-909, (181 Sq. Yards. ఇల్లుతో కలిపి) అమ్మబడును. సెల్: 8106019882, 8096677123.
NTW-323177

ఆదిత్య శ్రీ రియాల్టర్స్ & డెవలపర్స్
★మీకు సంబంధించిన ఖాళీ స్థలాలను గానీ, ఇళ్ళ స్థలాలను గానీ, వ్యవసాయ స్థలాలను గానీ, మాకు డెవలప్‌మెంట్ ఇవ్వండి మీరు ఆశించినంత పొందండి. సంప్ర: 9394326111, 7981174745.
NTW-00

కోర్టు కేసులు
★మీరు మీ కోర్టు కేసులతో బాధ పడుతున్నారా? NOC ఇబ్బందులు ఉన్నాయా? ఎంత క్లిష్టమైన కేసులైనా తక్కువ Feesతో నమ్మకమైన లాయర్‌తో Solve చేస్తాం. GLS, L.B.నగర్, Hyd. 7893011777.
NT-311861

CHANGE OF NAME
★I, MAHEMOODA BEGUM, W/o. SYED MUSTAFA HUSSAIN (New Name), previously called MAHAMOODA BEGUM (Old Name), R/o. H.No. 2-7-915/1/A/1, Alipura, Subedari, HNK City & Dist., T.S., India, and solemnly declare.
NTW-00

CHANGE OF NAME
★I, KANDUKURI SANDHYA (New Name), previously called KORUTLA SANDHYA (Old Name) W/o. KANDUKURI YUGENDRA CHARY, R/o. H.No. 5-8-203 to 207, Flat No. 304, Ramaiah Residency, Kishanpura, Near CDU, HNK Dist., and solemnly declare.
NTW-00

WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311806
★ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న వారికి కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి, కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు చూపించబడును. 7997997364/5.
NT-327958

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

# పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

- జూన్ 30లోగా పూర్తి చేయాలి
- ట్రైబల్ వెల్ఫేర్ అధికారులతో ఎమ్మెల్యే కడియం సమీక్ష

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

హనుమకొండ, మార్చి 9 : పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం పరిధి గిరిజన సంక్షేమశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో మంజూరైన అభివృద్ధి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రోడ్డు సౌకర్యం లేని తండాలు, జీపీలకు రూ.40 కోట్ల విలువైన 33 రోడ్లు మంజూరు చేసిందన్నారు. నూతన జీపీ భవనాలకు రూ.20 లక్షలు, నియోజకవర్గ కేంద్రంలో బంజారా భవన్ నిర్మాణానికి రూ. 2 కోట్ల మంజూరు చేసిందని తెలిపారు. ఈ పనులను జూన్ 30వ తేదీలోగా పూర్తి చేయాలని అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. నిధులు సరిపోకపోతే ఎస్టిమేట్ చేసి అదనపు నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. బంజారా భవన్ కోసం స్టేషన్ ఘన్‌పూర్‌లో రెవెన్యూ అధికారులతో మాట్లాడి స్థలం కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. ఘన్‌పుర్‌లోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు తయారు చేయాలని కోరారు.

## పట్టాలు దాటుతుండగా రైలు ఢీ

### 80 గొర్రెలు, కాపరి మృతి

ప్రమాదంలో మృతిచెందిన గొర్రెలు

ఖిలావరంగల్, మార్చి 9: పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని గొర్రెల తోపాటు కాపరి మృతి చెందిన ఘటన శనివారం సాయంత్రం వరంగల్-కాజీపేట రైల్వేస్టేషన్ల మధ్య జరిగింది. వివరాల్లోకి వెళ్లితే.. న్యూశాయంపేటకు చెందిన చల్లా పోశాలు(50) రోజు మాదిరిగానే గొర్రెలను మేపడానికి సమీప ప్రాంతాలకు వెళ్లాడు. సాయంత్రం ఇంటికి తిరిగి వస్తుండగా న్యూశాయంపేటలోని రైల్వేగేటు వద్ద గొర్రెలు పట్టాలు దాటుతున్నాయి. ఈ క్రమంలో రైలును గమనించిన పోశాలు గొర్రెలను రైలు పట్టాల నుంచి దూరంగా తరిమేస్తుండగా ప్రమాదవశాత్తు ఢీకొట్టింది. ఈ ఘటనలో సుమారు 80 గొర్రెలతో పాటు కాపారి పోశాలు అక్కడికక్కడే మృతిచెందినట్లు స్థానికులు తెలిపారు.

## ఉరేసుకుని యువతి ఆత్మహత్య

కాజీపేట, మార్చి 9 : క్షణికావేశంలో ఓ యువతి (ఎంటెక్ విద్యార్థిని) ఉరేసుకుని శనివారం ఆత్మహత్య చేసుకున్నది. సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కాజీపేట సిద్ధార్థనగర్‌కు చెందిన బల్గూరి వేణుగోపాల్ కూతురు ప్రిందా(28) హైదరాబాద్‌లో గత ఏడాది ఎంటెక్ పూర్తి చేసింది. ప్రస్తుతం ఇంట్లో ఉంటూ పీహెచ్‌డీకి ప్రిపేర్ అవుతున్నది. ఆమెకు ఇటీవల ఇండియాతో పాటు అమెరికాలో సీట్ వచ్చింది. ఈ క్రమంలో ఎక్కడ చేస్తే బాగుంటుందో అని ఆలోచిస్తూ డిప్రెషన్‌కు గురైంది. ఈ నెల 7న రాత్రి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేసి పెంట్ హౌస్‌కు వెళ్లిపోయింది. శుక్రవారం తల్లిదండ్రులు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయక పోవడంతో వెళ్లి చూడగా ఫ్యాన్‌కు ఉరేసుకుని విగతజీవిగా కనిపించింది. కాగా, తన కూతురు మరణంపై తమకు ఎలాంటి అనుమానం లేదని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## మద్యం మత్తులో వృద్ధుడు..

శాయంపేట, మార్చి 9 : మద్యం మత్తులో వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై దేవేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. కొప్పులకు చెందిన వేములపల్లి సాంబయ్య(64) వ్యవసాయంతో పాటు తాపీమేస్త్రీ పని చేస్తుండేవాడు. కొన్నేళ్లుగా మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో శుక్రవారం మద్యం మత్తులో ఇంట్లో పురుగుల మందు తాగాడు. దీంతో అతడిని ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. అతడి కుమారుడు వరుణ్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## పేకాటరాయుళ్లపై కేసు

ఖిలావరంగల్, మార్చి 9 : మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ పరిధి కరీమాబాద్‌లో పేకాడుతున్న ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు. కరీమాబాద్‌కు చెందిన గడ్డం భాస్కర్, గడ్డం రాజు, మడిశెట్టి శ్రీనివాస్, పాలకుర్తి సారంగపాణి, దాసి రాజు, దేవర రమేశ్ నుంచి రూ. 24,010 నగదు, మూడు మొబైళ్లు, పేకలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

## పోలీసు స్టేషన్‌లో ఏసీపీ తనిఖీ

సంగెం, మార్చి 9 : సంగెం పోలీస్ స్టేషన్‌ను మామునూరు ఏసీపీ తిరుపతి శనివారం సందర్శించారు. రికార్డులను పరిశీలించి, పెండింగ్ కేసుల వివరాలతో పాటు సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. పర్వతగిరి సీఐ ఇస్లావత్ శ్రీనివాస్ నాయక్, సంగెం ఎస్సై ఎల్ నరేశ్‌తో పలు విషయాలపై చర్చించారు. రౌడీషీటర్ల తగాదాల్లో తలదూర్చితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఆర్టీసీలో పీఆర్సీ సంబురాలు

హనుమకొండ చౌరస్తా, మార్చి 9 : ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం 21 శాతంతో పీఆర్సీ ప్రకటించడంతో సంబురాలు చేసుకున్నారు. శనివారం రాత్రి వరంగల్-1 డిపోలో ఉద్యోగులు స్వీట్లు తినిపించుకుని వేడుకలు జరుపుకున్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన డీసీసీబీ చైర్మన్ మార్నేని

సుబేదారి, మార్చి 9 : ఉమ్మడి వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి, డైరెక్టర్లు పోలెపాక శ్రీనివాస్, చాపల యాదగిరి శనివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చైర్మన్‌తో పాటు ఆయన సతీమణి, ఐనవోలు ఎంపీపీ మధుమతి కాంగ్రెస్‌లో చేరారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఉన్నారు.

**మార్నేని చేరికపై వ్యతిరేకత**

ఐనవోలు : డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ఎంపీపీ మధుమతి దంపతులు కాంగ్రెస్‌లో చేరాడన్ని కొంతమంది పార్టీ మండల నేతలు తీవ్రంగా వ్యతిరేస్తూ వాటాప్స్ స్టేటస్‌లో ప్రదర్శించిచారు. అదేవిధంగా గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులతో గర్నిళ్లపల్లి పార్టీ నేతలకు ఎటువంటి సంబంధం లేదని ఎంపీటీసీ బీరం మానిక ఒక ప్రకటనలో తెలిపారు.

## 'దమ్ముంటే పదవులకు రాజీనామా చేయాలి'

స్వీట్లు పంచుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

ఐనవోలు, మార్చి 9 : డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ఎంపీపీ మార్నేని మధుమతి ఉమ్మడి పదవులకు రాజీనామా చేసి పార్టీ మారాలని జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల్లి శ్రీరాములు, దర్గా సొసైటీ చైర్మన్ ఊకంటి వనం రెడ్డి, కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్‌రావు, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఉస్మాన్‌అలీ, వైఎస్ ఎంపీపీ తంపుల మోహన్ డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రవీందర్‌రావు టీడీపీలో రాజకీయ నిరుద్యోగిగా ఉన్నప్పుడు టీఆర్ఎస్ రాజకీయ జీవితాన్ని ప్రసాదించిందని గుర్తుచేశారు. కొత్తగా ఏర్పడిన ఐనవోలు మండలానికి మధుమతికి ఎంపీపీగా అవకాశం ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. పార్టీలో ఎంతో మంది సీనియర్, ఉద్యమనాయకులు ఉన్నా మార్నేనికి డీసీసీబీ చైర్మన్ పదవి ఇస్తే.. బీఆర్ఎస్ అధికారం కోల్పోయిన మూడు నెలలకే కాంగ్రెస్ పార్టీ వైపు ఎందుకు వెళ్తున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం మార్నేని దంపతులు పార్టీని వీడడం వల్ల కార్యకర్తలు, నాయకులకు స్వేచ్ఛ వచ్చిందంటూ స్వీట్లు పంచుకున్నారు. సమావేశంలో సొసైటీ వైస్ చైర్మన్ బాబు, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ జయపాల్, జిల్లా ఆత్మ కమిటీ డైరెక్టర్లు రాజాలు, మండల కో ఆప్షన్ సభ్యుడు గుంపావళి, సొసైటీ డైరెక్టర్ కుమార్, మండల ప్రచార కార్యదర్శి కోమలత, నాయకులు లక్ష్మణ్, సంపత్, కుమార్, శ్రావణ్, సంపత్, శేఖర్, ప్రభాకర్, అరుణ్ పాల్గొన్నారు.

## నేడు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

హసన్‌పర్తి, మార్చి 9 : చింతగట్టు సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేపట్టినందున ఆదివారం ఉదయం 8.30 నుంచి 11.30 గంటల వరకు కేసీ క్యాంప్, రామారం, భీమారం, ఎర్రగట్టుగుట్ట, కిట్స్ కళాశాల, హసన్‌పర్తి, చింతగట్టు, కొమటిపల్లి, భద్రకాళీనగర్‌లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏడీఈ గంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## నేడు పరకాలలో బీఆర్ఎస్ సమావేశం

పరకాల/నడికూడ, మార్చి 9 : పరకాలలోని పద్మశాలి భవనంలో బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం ఆదివారం ఏర్పాటు చేసినట్లు పట్టణాధ్యక్షుడు మడికొండ శ్రీను, నడికూడ మండలాధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హాజరుకానున్నారని, ప్రజాప్రతినిధులు, సొసైటీ, మార్కెట్ కమిటీల మాజీ చైర్మన్లు, నాయకులు, కార్యకర్తలు తప్పకుండా హాజరుకావాలన్నారు.

## విధుల్లో చేరిన సీఐ పవన్‌కుమార్

గీసుగొండ, మార్చి 9 : గీసుగొండ సీఐగా పవన్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన సీఐ గుగులోత్ బాబులాల్ వీఆర్‌కు బదిలీ కాగా, ఇంతేజార్‌గంజ్ సీఐ పవన్‌కుమార్ గీసుగొండకు బదిలీపై వచ్చారు.

## 'ముదిరాజ్ రిజర్వేషన్ కోసం ఐక్య కార్యాచరణ'

నర్సంపేట రూరల్, మార్చి 9: ముదిరాజ్ రిజర్వేషన్ కోసం ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) ఐక్య కార్యాచరణ చేస్తుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ అన్నారు. కమ్మపల్లిలో శనివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఆదివారం హైదరాబాద్‌లోని బీసీ భవన్‌లో మెపా రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశానికి 33 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హాజరై రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకోనున్నట్లు చెప్పారు. సమావేశంలో మెపా డివిజన్ కన్వీనర్ పెండ్యాల యాదగిరి, మండల బాధ్యులు పెండ్యాల మధు, కుమార్, నగేశ్, అశోక్, శోభన్, రమేశ్, మోహన్, హంస వెంకటేశ్వర్లు, ఓరుగంటి కుమారస్వామి పాల్గొన్నారు.

## కాశీవిశ్వేశ్వరాలయ హుండీ ఆదాయం రూ. 3.30 లక్షలు

కాశీబుగ్గ, మార్చి 9: కాశీవిశ్వేశ్వరాలయంలో శనివారం తెల్లవారుజామున హుండీని లెక్కించారు. ఈ సందర్భంగా రూ. 3,30,070 ఆదాయం సమకూరినట్లు నిర్వాహకులు తెలిపారు. వరాల హుండి, గండదీపం, ఇతర హుండీల ద్వారా రూ. 68,520, అభిషేకం ద్వారా 1,18,500, అర్చనల ద్వారా రూ. 32,600, ప్రత్యేక దర్శనం ద్వారా రూ. 34,640, కట్నాల ద్వారా భక్తులు చదివింపులు చేసినవి రూ. 70,310, కొబ్బరి చిప్పల ద్వారా రూ. 5,500 వచ్చినట్లు వెల్లడించారు. అలాగే, ఉదయం ఆలయంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, అన్నపూజ నిర్వహించారు.

## 11 నుంచి ఫాతిమా మాతా ఉత్సవాలు

మడికొండ, మార్చి 9 : ఈ నెల 11 నుంచి 13 వరకు ఫాతిమా మాత ఉత్సవాలు(తిరునాళ్లు) నిర్వహించనున్నట్లు వరంగల్ పీఠాధిపతి ఉడుముల బాల తెలిపారు. కాజీపేట మీడియా పాయింట్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఉత్సవాల వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. 11న స్వర్ణ జూబ్లీ వేడుకలు, దంపతుల వాగ్దానం, నూతనీకరణ, 12న స్వస్థత ప్రార్థనలు, దివ్య పూజా బలి, మహారథ ప్రదక్షిణ, దివ్యప్రసాద ప్రదక్షిణ-ఆశీర్వాదం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 13న స్వస్థత ప్రార్థన, ముగింపు వేడుకలు చేపట్టనున్నట్లు చెప్పారు. సమావేశంలో ఫాతిమా కేథడ్రల్ విచారణ గురువు మర్రెడ్డి, బిషప్ సెక్రటరీ అనుకిరణ్, ఫాతిమా కేథడ్రల్ ప్రెసిడెంట్ దయాసాగర్, ఫాదర్లు జెరోన్, బాల్తా, సురేందర్, కరుణాకర్, రాజమోహన్‌రావు, మాథ్యూస్‌రెడ్డి, సుధీర్ పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక సంగీత సమ్మేళనం

పోచమ్మమైదాన్, మార్చి 9: ఓరుగల్లు సాంస్కృతిక ప్రత్యేకతలను దృష్టిలో పెట్టుకుని నిర్వహిస్తున్న సాహిత్య సంగీత సమ్మేళనం మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నదని ఏకశిల కరోకే క్లబ్, తెలంగాణ రాష్ట్ర కవుల సంక్షేమ సమాఖ్య నిర్వాహకులు రాజ్‌కుమార్, విజయ్‌కుమార్, సిరాజుద్దీన్, రవికుమార్ తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా హనుమకొండలోని డాక్టర్ జగదీశ్‌బాబు కళా ప్రాంగణంలో శనివారం రాత్రి సాహిత్య సంగీత సమ్మేళనం నిర్వహించారు. ముందుగా ఎంపిక చేసిన 30 మంది కవి గాయకులతో నవరసభరితంగా ఆరుగంటలపాటు కొనసాగింది. ఈ సందర్భంగా మహిళా గాయని, పలువురు కవయిత్రులను సన్మానించినట్లు రేవతి తెలిపారు. అలాగే, గజవెల్లి రాం నర్సింహస్వామి జన్మదినం సందర్భంగా కవులు, గాయకులను సత్కరించారు. కార్యక్రమంలో సామాజికవేత్త కాజీపేట పురుషోత్తం దంపతులు, పోతనాచార్యులు, కళా రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

# వేయిస్తంభాల రుద్రేశ్వరునికి నాగవెల్లి సదస్యం

హనుమకొండ చౌరస్తా, మార్చి 9 : చారిత్రక రుద్రేశ్వరస్వామి వేయిస్తంభాల దేవాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రుద్రేశ్వరి-రుద్రేశ్వరుని కల్యాణోత్సవం అనంతరం నాగవెల్లి సదస్యం నిర్వహించినట్లు ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం 51 కిలోల పెరుగన్నంతో మహా అన్నపూజ నిర్వహించనున్నట్లు తెలిపారు. వేద పండితుడు గంగు మణికంఠశర్మ, ఉపేంద్రశర్మ, మేఘశ్యాం, వెంకటరమణాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

**లింగోద్భవ పూజలో సీపీ**

శాయంపేట : మండలంలోని పెద్దకోడెపాకలో పురాతన శివాలయంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన లింగోద్భవ పూజకు వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా కుటుంబ సమేతంగా హాజరయ్యారు. అనంతరం అభిషేకం చేసి పూజలు నిర్వహించారు. ఆయన వెంట పరకాల ఏసీపీ కిశోర్‌కుమార్ ఉన్నారు.

**గట్టు మల్లన్న ఆలయంలో పెద్దపట్నం**

వేలేరు : మండలంలోని మల్లికుదుర్ల గట్టు మల్లికార్జున స్వామి ఆలయంలో ఒగ్గు పూజారులు శనివారం పెద్దపట్నం వేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు వినయ్‌శర్మ, మహేశ్‌శర్మ, ఒగ్గు పూజారులు సాంబరాజు, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.


హనుమకొండ చౌరస్తా : వేయిస్తంభాల గుడిలో పూజలు చేస్తున్న ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ

శాయంపేట : పెద్దకోడెపాకలో పూజలు చేస్తున్న సీపీ అంబర్‌కిశోర్ ఝా

వేలేరు : మల్లికుదుర్ల గట్టు మల్లికార్జునస్వామి ఆలయంలో పెద్ద పట్నం వేస్తున్న ఒగ్గు పూజారులు, భక్తులు

## కేటీఆర్‌ను కలిసిన కార్పొరేటర్లు

కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న కార్పొరేటర్లు

గిర్మాజీపేట, మార్చి 9: వరంగల్ తూర్పు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను శనివారం డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, కార్పొరేటర్లు మరుపల్ల రవి, పల్లం పద్మా రవి, సిద్ధం రాజు, గందె కల్పనా నవీన్, బోగి సువర్ణా సురేశ్ పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ నీళ్లు రావు : ఎమ్మెల్యే రేవూరి

గీసుగొండ, మార్చి 9: రైతులు బోర్లు, బావులపై ఆధారపడి వ్యవసాయం చేయాలని, శ్రీరాంసాగర్ కెనాల్ ద్వారా సాగు నీళ్లు ఇచ్చే పరిస్థితి లేదని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. కోనాయిమాకుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును శనివారం పరిశీలించారు. ఈ ప్రాజెక్టు ద్వారా గీసుగొండ, సంగెం, దుగ్గొండి మండలాల్లో 14వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని అధికారులు వివరించారు. రూ.139 కోట్లతో ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయని, ఇప్పటి వరకు రూ.39 కోట్లు ఖర్చు చేశామని ఎమ్మెల్యేకు చెప్పారు. 12.15 కిలోమీటర్ల కెనాల్ నిర్మాణానికి గాను ఇప్పటికే 11.7 కిలోమీటర్ల తవ్వకంతో పాటు సీసీ పనులను పూర్తి చేశామన్నారు